సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 177 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | బుధవారం 16-09-2026


## దేశ నిర్మాణంలో ఆయన సేవలు చిరస్మరణీయం



- సర్ ఎం. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి
- విశ్వేశ్వరయ్య జీవితం స్ఫూర్తిదాయకం
- ఇంజినీర్ల సేవలు దేశ ప్రగతికి కీలకం
- మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మిగతా 2లో

- ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్
- నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో సర్కార్ కీలక నిర్ణయం
- రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ
- జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి
- రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ
- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.
- ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది.

### ప్రభుత్వంపై బురద జల్లేందుకు

## అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయి

**జీవో నెం.9 మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ మేరకు నిబంధనలకు మిగతా 2లో

## మాజీ మంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం



- ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం విశాఖ నివాసంలో కన్నుమూశారు.
- ఏలూరు నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గిన ఆయన.. వైఎస్సార్‌సీపీ హయాంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పని చేసిన సంగతి తెలిసిందే.

ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం మిగతా 2లో

## లొంగేది లేదు.. సుప్రీం లీడర్ బతికే ఉన్నారు

- అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తేల్చిచెప్పారు.
- అదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, ఆయన తన విధులను కొనసాగిస్తున్నారని సంచలన ప్రకటన చేశారు.



అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తేల్చిచెప్పారు. అదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, మిగతా 2లో

## రూ. 12,300 కోట్ల సీఎం విజయ్ డీల్ : 9 వేల ఉద్యోగాలు

- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బ్రిటన్ పర్యటన: రూ. 12,300 కోట్ల పెట్టుబడులు
- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా నాలుగు కీలక పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేశారు.



చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా నాలుగు కీలక పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచారం ప్రకారం, ఈ ఒప్పందాల విలువ దాదాపు మిగతా 2లో

### చిన్న శ్రీను రాకతో ఉత్తరాంధ్రలో

## టీడీపీ మరింత బలపడింది



- ఇటీవల టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను
- మంత్రి కొండపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీను
- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్న శ్రీను
- వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చేరికతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.


వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) చేరికతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. కొండపల్లిని మజ్జి శ్రీనివాసరావు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంటేడ శ్రీదేవి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు సాదర స్వాగతం పలికారు. మిగతా 2లో

- అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు.
- 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది.
- అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం.
- అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు.
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.
- మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

### ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో సీఎం రేవంత్ భేటీ..

## మూసీపై కీలక చర్చలు

**మూసీ నది పునరుజ్జీవం కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం**



అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రస్తుతం ఉన్న మిగతా 2లో

## 22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది



- లక్షలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బంది పడుతున్నారన్న రఘునందన్ రావు
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సమాధానం దాటవేశారని విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లే రాజకీయాలు చేస్తోందని మండిపాటు

తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మిగతా 2లో

### డీఎస్సీ అక్రమాలపై చంద్రబాబుకు

## వైఎస్ జగన్ మరోసారి ప్రశ్నలు

**దేశ భవిష్యత్తును నిర్మించేది ఇంజనీర్లే: వైఎస్ జగన్**

- ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.
- ఇంజనీరింగ్ అంటే కేవలం భవనాలు, రహదారులు, వంతెనలు నిర్మించడం మాత్రమే కాదని.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ దేశ భవిష్యత్తును నిర్మించడమని అన్నారాయన.



ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంజనీరింగ్ అంటే కేవలం భవనాలు, రహదారులు, మిగతా 2లో

## నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు



**కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువ చేస్తున్నారు.. పోలీసులపై కేటీఆర్ ఫైర్**

**సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్**

**పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్**

హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై మిగతా 2లో

### ఈ అద్భుత విజయం ఆంధ్రప్రదేశ్ క్రీడా ఖ్యాతిని

## ప్రపంచస్థాయికి తీసుకెళ్లింది

**దేశ కీర్తిని మరింత పెంచాలి**

- జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకూ విస్తరించిన బోడెన్సీ సరస్సులో ఏకంగా 12 కిలోమీటర్ల దూరాన్ని వెట్‌సూట్ లేకుండా ఈదుతూ ప్రపంచ రికార్డు సృష్టించారు.
- ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డును నమోదు చేసిన గణేష్ మాస్టర్‌కు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.



పారా స్విమ్మింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బలగ గణేష్ మాస్టర్ అరుదైన ఘనత సాధించారు. జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకూ విస్తరించిన బోడెన్సీ సరస్సులో ఏకంగా 12 కిలోమీటర్ల దూరాన్ని వెట్‌సూట్ లేకుండా ఈదుతూ ప్రపంచ రికార్డు సృష్టించారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డును నమోదు చేసిన గణేష్ మాస్టర్‌కు మిగతా 2లో

కర్నూలు సీమకిరణం నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# కేసీ కెనాల్‌లోనే వినాయక నిమజ్జనం

భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం

600 మీటర్ల మేర ట్యాంక్ తరహాలో ఏర్పాట్లు

6 నుంచి 9 అడుగుల మేర నీటి మట్టం ఉండే అవకాశం

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా





**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 14, (సీమకిరణం న్యూస్) :** వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తుల మనోభావాలు, కమిటీ సభ్యుల విజ్ఞప్తులకు అనుగుణంగా కేసీ కెనాల్‌లోనే నిమజ్జనం నిర్వహించాలనే తుది నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్ల పై గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో, సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ తరువాత, ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో మరియు ప్రత్యేకమైన సెంటిమెంట్‌తో గణేష్ నిమజ్జన వేడుకలు జరిగే నగరాల్లో కర్నూలుకు ప్రత్యేక స్థానం ఉందని మంత్రి పేర్కొన్నారు. 40 ఏళ్లకు పైగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కమిటీ సభ్యుల విజ్ఞప్తుల మేరకు ఈసారి కూడా కేసీ కెనాల్‌లోనే గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు..ప్రస్తుతం సుంకేసుల బ్యారేజ్‌లో నీటి లభ్యత లేకపోవడం, గత రెండు దశాబ్దాల రికార్డులతో పోలిస్తే అత్యల్ప నీటి మట్టం ఉండటం వల్ల అక్కడి నుంచి కేసీ కెనాల్‌కు నీరు వచ్చే అవకాశం లేని పరిస్థితి నెలకొందన్నారు. ఉన్న కొద్దిపాటి నీటిని త్రాగునీటి అవసరాల కోసం నిలువ చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేసీ కెనాల్‌లోని అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ ప్రాంతాల్లో అవసరమైన గోడలను నిర్మించి, సుమారు 600 మీటర్ల మేర ప్రాంతాన్ని ట్యాంక్ తరహాలో నీటి నిల్వ చేయడానికి సిద్ధం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం కర్నూలు నీటి సరఫరా కేంద్రం నుండి రోజువారీగా లభించే వాటర్ ట్రీట్మెంట్ తర్వాత వచ్చే నీరు, బ్యాక్‌వాటర్ తదితర మార్గాల ద్వారా సుమారు 20 లక్షల లీటర్ల నీరు అందుబాటులోకి వస్తున్నట్లు మంత్రి తెలిపారు. నిమజ్జన సమయానికి అక్కడ 6 నుంచి 9 అడుగుల మేర నీటి మట్టం ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. దీనివల్ల భక్తులు, వినాయక విగ్రహాల ను నిమజ్జనం చేసుకునే అవకాశం కల్పించనున్నారన్నారు. అదే విధంగా 600 మీటర్ల పరిధికి అనుగుణంగా అవసరమైన క్రేన్లు, భద్రతా చర్యలు, ఇతర మౌలిక ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నామని మంత్రి తెలిపారు... హంద్రీనీవా సుజల స్రవంతి కాలువలో నన్నూరు టోల్గేట్ , తడకనపల్లి మరియు ఉలిందకొండ పరిసరాలలో నిమజ్జనం నిర్వహించే అంశాన్ని పరిశీలించినప్పటికీ, భక్తులు, వినాయక చవితి కమిటీ సభ్యుల భావోద్వేగాలు, విజ్ఞప్తులను గౌరవిస్తూ కేసీ కెనాల్‌లోనే నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు.. ఈసారి గతంలో కంటే మరింత వైభవంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సురక్షితంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ... కర్నూలు నగరంలో గత 4 దశాబ్దాలుగా వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఈ ఏడాది నిర్వహించనున్న నిమజ్జన కార్యక్రమాన్ని భక్తుల సెంటిమెంట్‌కు అనుగుణంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉన్న పరిస్థితుల్లో కీసీ కెనాల్‌లో నీటిని నిల్వ చేసి, అవసరమైన చోట అడ్డుగోడ ఏర్పాటు చేసి నిమజ్జనానికి అనుకూలంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరిన ప్రాంతంలోనే నిమజ్జన ఏర్పాట్లు చేసేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేసి కెనాల్ వద్ద నిమజ్జనం కోసం ఘాట్ ఏర్పాటు చేయడంతో పాటు, అక్కడ భద్రతా పరంగా మెరుగైన ఏర్పాట్లు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు.. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్ శాఖల సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీతో సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేసి నిమజ్జన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు బందోబస్తు పరంగా తీసుకోవాల్సిన అని జాగ్రత్తలను తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ఓబులేసు , ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి , ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు , డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహ , వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎం. హరికృష్ణ



**వెల్దుర్తి, సెప్టెంబర్ 15, (సీమకిరణం న్యూస్) :** ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారం, బాధితులకు న్యాయం అందించడంలో కీలకమైన ఎస్సీ, ఎస్టీ సబ్ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఎం. హరికృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు కర్నూలు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎస్సీ, ఎస్టీ సబ్ డివిజన్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ కె. సందీప్‌కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

### విద్యార్థి దశ నుంచే పోరాటం..

ఎం. హరికృష్ణకు విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాటం చేసిన అనుభవం ఉంది. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ లో పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించారు. విద్యార్థుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తూ తనదైన ముద్ర వేశారు. చిన్ననాటి నుంచే సామాజిక సమస్యలపై స్పందిస్తూ ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు.

### బాధితులకు అండగా..

ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, వివక్ష, అట్రాసిటీ కేసులు, బాధితులకు పరిహారం, పునరావాసం తదితర అంశాలపై మానిటరింగ్ కమిటీ పర్యవేక్షణ చేస్తుంది. బాధితులకు సకాలంలో న్యాయం అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేయడం కమిటీ సభ్యుల బాధ్యతల్లో కీలకమైనది. ఈ నేపథ్యంలో హరికృష్ణ నియామకానికి ప్రాధాన్యం ఏర్పడింది.

### గల్లీ నుంచి అధికారుల వరకు సమస్యలపై గళం...

ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో హరికృష్ణ గతంలోనూ చురుకుగా వ్యవహరించారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ సబ్ డివిజన్ మానిటరింగ్ కమిటీలో సభ్యుడిగా బాధ్యతలు చేపట్టడంతో ఆయా వర్గాల సమస్యలను మరింత సమర్థంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించింది.

### బాధ్యతకు న్యాయం చేస్తా..

తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కర్నూలు ఆర్డీఓ, కమిటీ చైర్మన్ కె. సందీప్‌కుమార్‌కు హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానన్నారు. హరికృష్ణ నియామకంపై బొమ్మిరెడ్డిపల్లె గ్రామస్థులు, విద్యార్థి, ప్రజా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు

# మట్టి గణపతిని పూజిద్దాం...పర్యావరణం కాపాడుకుందాం

పాత్రికేయ గణపతికి ఘనంగా రెండవ రోజు వేడుకలు

కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి చేతులమీదుగా ప్రసాద వితరణ

కందనవోలు దినపత్రిక వ్యవస్థాపకులు కురువ శ్రీనువాసులు అన్నదానం







**కర్నూలు ప్రతినిధి,సెప్టెంబర్ 15, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా కలెక్టరేట్ సమాచారం శాఖ ఆవరణలో పాత్రికేయ గణేష్ ఉత్సవ స మితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి మంగళవారం రెండవ రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూజారి వ్యాపారి శ్రీకాంత్ ప్రత్యేక పూజలు జరిపించారు. పూజల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, జేసీ నూరుల్ ఖమర్ లు హాజరై పూజలు చేశారు. అనంతరం కందనవోలు దినపత్రిక వ్యవస్థాపకులు కురువ శ్రీనువాసులు అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కురువ శ్రీనువాసులు మాట్లాడుతూ వినాయక చ వితి ఉత్సవాలు భక్తి,ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని పెంపొందించేలా ఉండాలని అన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ నివారణకు సహకరిస్తూ మట్టి గణపతి విగ్రహాలను పూజంచడం ద్వారా పర్యావరణంను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. పాత్రికేయ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న కార్యక్రమాలు భక్తులు,ప్రజలను ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. గణనాథుడి సన్నిధిలో అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, భక్తులకు అన్న ప్రసాదం అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అధికారిని కె.జయమ్మ, హరి నాథ్ రెడ్డి,రామకృష్ణ,పాత్రికేయ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మంజునాథ్ యాదవ్,శ్రీనాథ్ రెడ్డి, అవినాష్,సాగర్,రాఘవేంద్ర గౌడ్,పరశు రాం,వి.విజయ్ కుమార్ యాదవ్, విజయ్ కుమార్, కిషోర్ కుమార్ రెడ్డి,ప్రకాష్,పుల్లం రాజు,గంగాధర్,అంజి,రమేష్,చెన్నయ్య, నరసింహ, పాత్రికేయులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో వీధి, వీధిలో కొలువుతీరిన గణనాధుడు



**వెల్దుర్తి, సెప్టెంబర్ 15, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తిలో వినాయక చవితి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. వివిధ రూపాల్లో గొప్ప గణనాథుని విగ్రహాలు ప్రతిష్ఠాపనలు గణేష్ మండప నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్నారు,భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు, చిన్నారులు, యువత,పెద్దలు పెద్ద సంఖ్యలో వినాయక మండపాలకు చేరుకున్నారు. స్వామివారికి కొబ్బరికాయలు సమర్పించి, గణనాథుడి ముందు గుంజీలు తీసి, మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు వినాయకుడిని ప్రార్థించారు.ప్రత్యేకంగా చిన్నారులు వినాయక చవితి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.ఆయా మండపాల నిర్వాహక కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. దీంతో వెల్దుర్తి లోని పలు వీధుల్లో భక్తి వాతావరణం నెలకొంది. మండలంలోని పలు గ్రామాల్లోనూ వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామాలు,పట్టణ వీధులు గణనాథుడి నామస్మరణతో మార్మోగుతున్నాయి. వాడవాడలా వినాయక విగ్రహాలు కొలువుదీరడంతో పండుగ వాతావరణం నెలకొంది.

# కోట్ల వారి గణేష్ ఉత్సవాల్లో ఘనంగా నృత్య పోటీలు







**డోన్ టౌన్, సెప్టెంబర్ 15,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గణేష్ ఉత్సవాల లో పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, తెలుగుదేశం యువ నాయకులు కోట్ల రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిననృత్య పోటీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేలా వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొ తెలిపారు.విద్యార్థులు తమలోని సృజనాత్మకతను, కళా ప్రతిభను ప్రదర్శించేందుకు గణేష్ ఉత్సవాలు ఒక మంచి వేదికగా నిలుస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులను ప్రోత్సహించే మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు, ఈ నృత్య పోటీల్లో దాదాపు 30 పాఠశాలలు, 8 కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని మొత్తం 105 నృత్య ప్రదర్శనలు చేశారనితెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మండల పరిషత్ ఎన్నికలపై కసరత్తు ముమ్మరం!

17 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల

అభ్యంతరాలు, సూచనలకు సెప్టెంబర్ 16 సాయంత్రం 5 గంటల వరకు అవకాశం



**వెల్దుర్తి, సెప్టెంబర్ 15, (సీమకిరణం న్యూస్):** మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ) ఎన్నికల నిర్వహణకు అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు రెండో సాధారణ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను సిద్ధం చేసినట్లు మండల ప్రజా పరిషత్ అధికారులు తెలిపారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని 17 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ)తో పాటు జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను సెప్టెంబర్ 15న ప్రకటించారు. ప్రజల పరిశీలనార్థం ఈ జాబితాను వెల్దుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల స్థానాలు, కేటాయింపులపై ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అభ్యంతరాలు, సూచనలు ఉంటే సెప్టెంబర్ 16వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు. అందిన అభ్యంతరాలు, సూచనలను పరిశీలించిన అనంతరం తుది పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించనున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 16న ఉదయం 11 గంటలకు వెల్దుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, పరిశీలనకు సంబంధించిన ప్రక్రియ నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ అభ్యంతరాలు, సూచనలు నిర్ణీత గడువులోగా తెలియజేయాలని అధికారులు కోరారు.

# వినాయక నిమజ్జనానికి చెరువుల పరిశీలన

అధికారుల సమీక్ష



**ప్యాపిలి సెప్టెంబర్ 15 (సీమ కిరణం న్యూస్) :** వినాయక చవితి సందర్భంగా మండలంలో నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ప్యాపిలి మండలంలోని నిమజ్జన ప్రదేశాలను సీఐ వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ భారతి ఏఈ వినయ్ సందర్శించి పరిశీలించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ,చెరువుల వద్ద భద్రతా ఏర్పాట్లు, వెలుతురు, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. భక్తులు, నిర్వాహకులు అధికారుల సూచనలు పాటించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు

# సకాలంలో పన్నులు చెల్లించాలి

గ్రామాభివృద్ధికి సహకరించాలి

పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు



**ప్యాపిలి సెప్టెంబర్ 15 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి ప్రజలు తమ ఇంటి, నీటి తదితర పంచాయతీ పన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు కోరారు. పంచాయతీకి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంతో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిలైట్లు, మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు బాధ్యతగా పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు

# పోలింగ్ స్టేషన్ల తుది జాబితా ప్రచురణ

పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు



**ప్యాపిలి సెప్టెంబర్ 15 (సీమ కిరణం న్యూస్):** మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ సాధారణ ఎన్నికలు--2026 నేపథ్యంలో ప్యాపిలి గ్రామ పంచాయతీ పరిధిలోని పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను మంగళవారం సంబంధించిన అధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రచురించారు. మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్ల వారీగా తుది జాబితాను అందుబాటులో ఉంచినట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి తెలిపారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓబులయ్య నగర్‌లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు

వినాయకుడి సేవలో బండి యూత్.. ఘనంగా ఉత్సవాలు

బండి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేశ్ నవరాత్రి వేడుకలు






**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 15 , (సీమకిరణం న్యూస్):** కృష్ణానగర్ సమీపంలోని ఓబులయ్య నగర్‌లో వినాయక చవితి వేడుకలను బండి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ఓబులయ్య నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. బండి యూత్ సభ్యులు వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# లైసెన్స్ దారులతో జిల్లా అధికారుల సమావేశం



**నెల్లూరు, ఆత్మకూరు, సెప్టెంబర్ 15, (సీమకిరణం న్యూస్) :** నెల్లూరు జిల్లా ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం.శంకరయ్య, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు మంగళవారం ఆత్మకూరు ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు రూరల్, ఏ.యస్.పేట, అనంతసాగరం, కలువాయి మండలాలకు చెందిన ప్రస్తుత బా-4 షాపుల లైసెన్సుదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు మాట్లాడుతూ 2026-27 సంవత్సరానికి ప్రభుత్వం కల్పించిన ఒక సంవత్సరం లైసెన్స్ రెన్యువల్ సౌకర్యం గురించి లైసెన్సుదారులకు వివరించారు. అలాగే లైసెన్స్ రెన్యువల్ ఫీజు, వార్షిక రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ , పర్మిట్ రూమ్ ఫీజు చెల్లింపు మరియు ఆన్‌లైన్ రెన్యువల్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని లైసెన్సుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే లైసెన్స్ రెన్యువల్‌కు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను 21వ తేదీ సాయంత్రం 5:00 గంటలలోపు పూర్తి చేయాల్సి ఉంటుందని గడువు లోపల లైసెన్సులు రెన్యూవల్ కు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎంవీ కృష్ణారావు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, సెప్టెంబర్ 15,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్) ద్వారా మంజూరైన మొత్తం రూ.55,00,000 (అక్షరాలా యాభై ఐదు లక్షల రూపాయల ) విలువైన చెక్కులను కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు కోట్ల రాఘవేంద్ర రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆరోగ్య చికిత్సలు, అత్యవసర వైద్య అవసరాలు, ప్రమాదాలు ఇతర సంక్షేమ కారణాల నిమిత్తం పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్న దానికి ఇది నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా పూజల్లో పాల్గొన్న వెల్దుర్తి సీఐ యుగంధర్



**వెల్దుర్తి, సెప్టెంబర్ 15, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తి వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వెల్దుర్తి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల విగ్రహాలకు వెల్దుర్తి సీఐ యుగంధర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాణి తోట, దాసరి వీధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వాహకుల ఆహ్వానంమేరకు సీఐ.యుగంధర్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం సీఐ యుగంధర్ విలేకరులతో మాట్లాడుతూ రెండు మండలాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ వినాయక చవితి పండుగను సుఖసంతోషాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుచోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను, నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వినాయక చవితి సందర్భంగా పోలీస్ లకు ప్రజలుసహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సీఐ యుగంధర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు నాగేష్, దాసరి సంఘం నాయకులు వెంకటేశు, గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్గో పార్సెల్ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

రూ.5.8 లక్షల విలువైన 12 సెల్‌ఫోన్లు, ఆర్గానిక్ ఫర్టిలైజర్స్ స్వాధీనం



**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 15, (సీమకిరణం న్యూస్):** కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని ఏపీఎస్‌ఆర్టీసీ కార్గో పార్సెల్ సర్వీస్‌లో జరిగిన పార్సెల్ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో బూడిదపాడు గ్రామానికి చెందిన తలారి సుధాకర్ (40)ను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి రూ.5.8 లక్షల విలువైన 12 సెల్‌ఫోన్లు, ఆర్గానిక్ ఫర్టిలైజర్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. 2026 ఆగస్టు 18, 19 తేదీల్లో కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని ఏపీఎస్‌ఆర్టీసీ కార్గో పార్సెల్ సర్వీస్‌లో 12 ఒప్పో కంపెనీ సెల్‌ఫోన్లు ఉన్న ఒక పార్సెల్ బాక్స్‌తో పాటు ఆర్గానిక్ ఫర్టిలైజర్స్ ఉన్న మరో పార్సెల్ బాక్స్ గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేసినట్లు కార్గో పార్సెల్ సర్వీస్ మేనేజర్ కే. మనోజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఈ నెల 13న ఎస్సై పోసా శ్రీనివాసులు కేసు నమోదు చేశారు. సీఐ విక్రమ్ సింహ పర్యవేక్షణలో ఎస్సై శ్రీనివాసులు దర్యాప్తు చేపట్టి, కార్గో పార్సెల్ సర్వీస్ పరిసరాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ ఫుటేజీలు, దర్యాప్తులో లభించిన ఇతర ఆధారాల ఆధారంగా బూడిదపాడు గ్రామానికి చెందిన తలారి సుధాకర్‌పై అనుమానం వ్యక్తమైందని పోలీసులు తెలిపారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతని వద్ద నుంచి చోరీకి గురైన 12 సెల్‌ఫోన్లు, ఆర్గానిక్ ఫర్టిలైజర్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసును నమోదు చేసిన 24 గంటల్లోనే దర్యాప్తు పూర్తి చేసి చోరీకి గురైన వస్తువులను రికవరీ చేయడంలో సీఐ విక్రమ్ సింహ, ఎస్సై పోసా శ్రీనివాసులు చాకచక్యంగా వ్యవహరించారని సీఐ విక్రమ్ సింహ తెలిపారు.

# సాగు చేసిన ప్రతి పంటకూ ఈకేవైసీ తప్పనిసరి



**వెల్దుర్తి, సెప్టెంబర్ 15 (సీమకిరణం న్యూస్)** రైతులు సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేయించుకుని ఈ-కేవైసీ (ఎలక్ట్రానిక్ ధృవీకరణ) పూర్తి చేయించుకోవాలని పత్తికొండ ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్ సూచించారు. మల్లేపల్లి, బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో రైతులకు ఈ-కేవైసీ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. రైతులు పంటలకు బీమా ప్రీమియం చెల్లించినప్పటికీ ఈ-కేవైసీ పూర్తి చేయించుకోకపోతే పంటల బీమా పథకం ప్రయోజనం పొందే అవకాశం ఉండదన్నారు. రైతులు స్వయంగా ఈ-కేవైసీ చేసుకోవచ్చని, లేదా సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి పూర్తి చేయించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పంట నష్టపరిహారం, పంటల బీమా పరిహారం మంజూరు కావాలంటే సాగు చేసి నమోదైన ప్రతి పంటకు ఈ-కేవైసీ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. రైతులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోపు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. అనంతరం ఎల్‌నినో ప్రభావానికి గురైన పత్తి, ఆముదం, కంది పంటలను ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్ పరిశీలించి, పంటల పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను రైతులతో చర్చించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ బాషా, వ్యవసాయ విస్తరణ అధికారి అజయ్ భార్గవ్, రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జ్‌లు ప్రమీల, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.



# వరుస పతనాలకు బ్రేక్


సెన్సెక్స్ 239, నిఫ్టీ 65 పాయింట్ల లాభం

దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. బ్యాంకింగ్, ఐటీ, వాహన షేర్ల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడైనప్పటికీ సూచీలు లాభాల్లో ముగిశాయి. వరుసగా నాలుగు రోజులుగా నష్టపోయిన సూచీలు ప్రారంభం నుంచే లాభాల బాట పట్టాయి. ఒక దశలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 239.37 పాయింట్లు అందుకొని 77,578.38 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ ఏడు రోజుల పతనం నుంచి లాభాల్లోకి మళ్లింది. మార్కెట్ ముగిసే సమయానికి 64.70 పాయింట్లు అందుకొని 23,518.50 వద్ద స్థిరపడింది. గత ఏడు సెషన్లలో నిఫ్టీ 1,030 పాయింట్లు లేదా 4.3 శాతం పతనం కాగా, సెన్సెక్స్ 3,000 పాయింట్లు తగ్గి 77,300కి పడిపోయిన విషయం తెలిసిందే. ఎఫ్ఐఐలు అమ్మకాలకు మొగ్గుచూపడం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు, అమెరికా బాండ్ ఈల్డ్ బలపడటం సూచీల పతనానికి ప్రధాన కారణాలు. మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, టాటా మోటర్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడగా..రిలయన్స్, ఎస్బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టపోయాయి.

# హైదరాబాద్ ఆఫీస్‌కు గిరాకీ నై

## తగ్గిన కొత్త ఆఫీస్ స్పేస్ సప్లై, లీజింగ్ 25 శాతం చొప్పున పతనం

## జూలై-సెప్టెంబర్‌కుగాను వెస్టియన్ నివేదిక



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేండ్లపాటు అత్యధిక డిమాండ్‌ను చూసిన హైదరాబాద్ రియల్టీకి ఇప్పుడు ఆదరణే కరువైపోయింది.అటు హౌజింగ్ మార్కెట్, ఇటు ఆఫీస్ మార్కెట్ రెండూ కుప్పకూలుతున్నాయి మరి. ఎన్నో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీలు విడుదల చేస్తున్న వరుస నివేదికలే ఇందుకు నిదర్శనం. దేశీయ రియల్టీపై అందులో హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ తీరుతెన్నులపై రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ ఓ రిపోర్టునిచ్చింది. ఇందులో ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆఫీస్ స్పేస్ సప్లై, లీజింగ్ 25 శాతం పడిపోయినట్టు తేలింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పరుగులకు బ్రేక్ పడిందా?.. సుమారు దశాబ్దకాలం కనిపించిన డిమాండ్ ఇప్పుడు కనుమరుగైపోతున్నదా?.. అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. కన్సల్టెన్సీ ఏదైనా.. చెప్పేది మాత్రం ఒక్కటే. అదే.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో నిస్తేజం ఆవరిస్తున్నదని. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ విడుదల చేసిన తాజా నివేదిక సైతం ఇదే చెప్తున్నది. మంగళవారం వచ్చిన ఈ రిపోర్టు.. హైదరాబాద్‌లోని ఆఫీస్ స్పేస్‌కు గిరాకీ అంతంతమాత్రంగానే ఉన్నట్టు తేల్చింది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో మార్కెట్‌లోకి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఆఫీస్ స్పేస్ గతంతో చూస్తే 25 శాతం తగ్గినట్టు పేర్కొన్నది. 4.1 మిలియన్ చదరపు అడుగులకే పరిమితమైనట్టు స్పష్టం చేసింది. అలాగే ఇదే సమయంలో లీజింగ్ కార్యకలాపాలు సైతం 25 శాతం క్షీణించి 2.79 మిలియన్ చదరపు అడుగుల వద్దే ఉన్నట్టు వెల్లడైంది.

### రివర్స్ గేర్‌లో..

దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలకు తమ కార్యాలయాల ఏర్పాటుకు ముందు గుర్తొచ్చేదే హైదరాబాద్. ఒకప్పుడు బెంగళూరు, ముంబైలకు ఈ ఘనత దక్కినా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సుమారు పదేండ్లపాటు అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అందించిన సహకారంతో ఆ నగరాల స్థానంలోకి హైదరాబాద్ వచ్చి చేరింది. ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, ఫార్మా, బయోసైన్స్, ఏవియేషన్, డాటా సెంటర్లు ఇలా అన్నింటికీ హైదరాబాదే ప్రధాన కేంద్రంగా విరాజిల్లింది. కానీ ఇప్పుడు ఆ ఉత్సాహం సన్నగిల్లింది. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకొనేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో ఆఫీస్ స్పేస్ సప్లై కూడా అందుకు తగ్గట్టుగానే తగ్గుతూ వస్తున్నది. దీనిపై రియల్టీ వర్గాల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి.


### ఢిల్లీ, బెంగళూరుల్లో..

ఓ వైపు హైదరాబాద్‌లో కొత్తగా వచ్చే ఆఫీస్ స్పేస్ క్షీణిస్తుంటే.. మరోవైపు బెంగళూరు, ఢిల్లీల్లో అది పెరుగుతూపోవడం గమనార్హం. ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో అందుబాటులోకి వచ్చిన నూతన ఆఫీస్ స్పేస్ 3.6 మిలియన్ చదరపు అడుగులు. గతంతో పోల్చితే 33 శాతం ఎక్కువ. అలాగే ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోనూ 2.3 మిలియన్ చదరపు అడుగులకు ఎగిసింది. మునుపటితో చూస్తే ఇది ఏకంగా 360 శాతం పెరగడం విశేషం. ముంబైలో 0.90 మిలియన్ చదరపు అడుగులతో యథాతథంగా కొత్త ఆఫీస్ స్పేస్ సరఫరా ఉన్నది. చెన్నైలో స్వల్పంగా తగ్గగా, కోల్‌కతాలో ఏ-గ్రేడ్ ఆఫీస్ స్పేస్ సప్లైనే లేదని వెస్టియన్ చెప్పింది. పుణెలో మాత్రం 26 శాతం తరుగుదల కనిపించింది. దీంతో హైదరాబాద్‌సహా దేశంలోని ఈ ఏడు ప్రధాన నగరాల్లో ఓవరాల్‌గా మార్కెట్‌లోకి కొత్త ఆఫీస్ స్పేస్ రాక 4 శాతం పడిపోయి జూలై-సెప్టెంబర్‌లో 12.8 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్టు వెస్టియన్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

### లీజింగ్‌లో..

ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో లీజింగ్ కార్యకలాపాలు 84 శాతం ఎగిసి 6.63 మిలియన్ చదరపు అడుగులకు చేరుకున్నాయి. పుణెలో 112 శాతం పెరిగి 2.33 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. చెన్నైలో లీజింగ్ కార్యకలాపాలు యథాతథంగానే ఉండగా, ముంబైలో స్వల్ప క్షీణత కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 17 శాతం, కోల్‌కతాలో 45 శాతం తగ్గాయి. ఇక బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో డిమాండ్ ఉన్నట్టు వెస్టియన్ చెప్తున్నది.

# నేడు స్టాక్ మార్కెట్లకు సెలవు కానీ సాయంత్రం మాత్రం




దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం క్లోజ్‌లో ఉంటాయి. నేడు మహారాష్ట్ర ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో బంద్ ఉంటాయని ప్రకటించారు. కానీ సాయంత్రం మాత్రం కొన్ని రకాల ట్రేడింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఆ విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. నేడు (నవంబర్ 20) బుధవారం స్టాక్ మార్కెట్‌లో ఉదయం సమయంలో ట్రేడింగ్ ఉండదు. ఈరోజున ఈక్విటీ, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ), సెక్యూరిటీస్ లెండింగ్ అండ్ బారోయింగ్ విభాగాల్లో ఎలాంటి ట్రేడింగ్ ఉండదని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బీఎస్ఈలు ప్రకటించాయి. అయితే మహారాష్ట్రలో ఈరోజు అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కమోడిటీ మార్కెట్ బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూసివేయబడుతుంది.

### సాయంత్రం మాత్రం...

అయితే సాయంత్రం సెషన్‌లో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ట్రేడింగ్ కొనసాగుతుంది. ఇది సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11:55 గంటల వరకు తెరిచే ఉంటుంది. కొన్ని వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు రాత్రి 9 గంటల వరకు జరుగుతాయి. ఎన్నికల సంఘం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తేదీలను అక్టోబర్ 15, 2024న ప్రకటించింది. ఈ క్రమంలో 288 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు జరుగుతుండగా, 4,136 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు శనివారం నవంబర్ 23, 2024న జరుగుతుంది.

### ఈరోజు బ్యాంకులకు కూడా సెలవు...

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ప్రకారం నవంబర్ 20 న మహారాష్ట్ర అంతటా అన్ని బ్యాంకులు మూసివేయబడతాయి. అంతరాయం లేని ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు ప్రకటించారు.

నిన్న మార్కెట్ ఎలా ఉంది?

భారత స్టాక్ మార్కెట్లో వరుసగా ఏడు రోజు క్షీణత మంగళవారంతో ముగిసింది. సెన్సెక్స్ 239.37 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద, నిఫ్టీ-50 64.70 పాయింట్ల లాభంతో 23,472.75 వద్ద ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు పెరగడం మార్కెట్‌ను బలపరిచింది. దేశీయ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కూడా ఇండెక్స్‌కు మద్దతునిచ్చాయి. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ 1,100 పాయింట్లు పెరిగింది. అయితే నిఫ్టీలోని 50 కంపెనీలలో 27 కంపెనీల షేర్లు చివరి గంటలో అమ్మకాల కారణంగా లాభాలు పరిమితమయ్యాయి.

### చివరి సమయంలో...

కానీ ట్రేడింగ్ చివరి గంటలో రష్యా, ఉక్రెయిన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగా విదేశీ పెట్టుబడిదారులు భారీ అమ్మకాల కారణంగా మార్కెట్ లాభాలను కోల్పోయింది. మంగళవారం నాటి సెషన్‌లో విదేశీ ఇన్వెస్టర్లు రూ. 3411 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.2783.89 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. అక్టోబర్ 2024 తర్వాత విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు నవంబర్ నెలలో కొనసాగుతాయి. నవంబర్ మొదటి పక్షం రోజుల్లో విదేశీ ఇన్వెస్టర్లు రూ.22420 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

# రోజుకు రూ.7 డిపాజిట్‌తో నెలకు రూ.5000 పెన్షన్ మోడీ సర్కార్ అద్భుతమైన స్కీమ్




ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేయడానికి ప్రయత్నిస్తారు. వారి డబ్బు సురక్షితంగా ఉన్న ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. అలాగే మంచి రాబడిని కూడా పొందుతారు. ఇది కాకుండా, కొంతమంది తమ వృద్ధాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టడంతోపాటు పెట్టుబడి నుండి పదవీ విరమణ చేసిన తర్వాత ప్రతి నెలా ఒకేసారి మొత్తం లేదా పెన్షన్ పొందే పథకం కోసం చూస్తారు. ఈ సందర్భంలో, ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన చాలా ప్రజాదరణ పొందింది. దీని చందాదారుల సంఖ్య 7 కోట్లకు చేరింది. ప్రభుత్వ అటల్ పెన్షన్ యోజన పదవీ విరమణ తర్వాత ఎటువంటి ఆర్థిక సమస్యలు లేకుండా వృద్ధాప్యాన్ని సరదాగా గడపడానికి బాగా ప్రాచుర్యం పొందింది. ప్రభుత్వం పెన్షన్‌కు హామీ ఇస్తుంది. మీరు ప్రతి నెలా చిన్న మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా మీ వృద్ధాప్యాన్ని ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు. ప్రతిరోజూ ఒక కప్పు టీ ధర కంటే తక్కువ పొదుపు చేయడం ద్వారా మీరు ప్రతి నెలా రూ. 5000 పెన్షన్ పొందవచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న అటల్ పెన్షన్ యోజన ద్వారా వృద్ధాప్యాన్ని హాయిగా గడపాలన్న కల నెరవేరుతుంది. ఇందులో రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో పెట్టుబడికి వయోపరిమితి 18 నుండి 40 సంవత్సరాల వరకు నిర్ణయించబడింది.

### ప్రతి నెలా 5000 రూపాయల పెన్షన్

ఈ పథకం కింద పింఛను పొందాలంటే కనీసం 20 ఏళ్లపాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అంటే, మీకు 40 ఏళ్లు నిండి ఇంకా పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే, మీకు 60 ఏళ్లు వచ్చిన వెంటనే మీకు పెన్షన్ రావడం ప్రారంభమవుతుంది. మీ వయస్సు 18 సంవత్సరాలు అనుకుందాం.. ఆపై ప్రతి నెలా 210 రూపాయలు డిపాజిట్ చేయడం ద్వారా పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో రోజుకు కేవలం 7 రూపాయలు మాత్రమే. మీరు 60 తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ పొందవచ్చు. మరోవైపు, మీకు 1,000 రూపాయల పెన్షన్ కావాలంటే, మీరు ఈ వయస్సులో ప్రతి నెలా 42 రూపాయలు మాత్రమే డిపాజిట్ చేయాలి. మీ వయస్సును బట్టి పెన్షన్ కోసం కొంత మొత్తాన్ని ప్రతి నెల డిపాజిట్ చేయాల్సి ఉంటుందని గుర్తించుకోండి. అటల్ పెన్షన్ యోజనలో చేరడం ద్వారా భార్యాభర్తలిద్దరూ నెలకు 10 వేల రూపాయల వరకు పెన్షన్ పొందవచ్చు. మరోవైపు 60 ఏళ్లలోపు భర్త చనిపోతే భార్యకు పింఛన్ సౌకర్యం లభిస్తుంది. భార్యాభర్తలిద్దరూ మరణించినప్పుడు, నామినీకి మొత్తం డబ్బు తిరిగి వస్తుంది. ఇందులో మీ ఇన్వెస్ట్‌కు రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com